# బీఆర్ఎస్‌లో జోష్

- ప్రజాఆశీర్వాద సభ గ్రాండ్ సక్సెస్‌తో క్యాడర్‌లో నూతనోత్సాహం
- ప్రచారంలో దూసుకుపోతున్న గులాబీ శ్రేణులు



మంగళ వారం సిరిసిల్లలో నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలు

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 18 (నమస్తే తెలంగాణ): అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ దూసుకుపోతున్నది. ప్రజాఆశీర్వాదం కోరుతూ నిర్వహించిన కేసీఆర్ సభ గ్రాండ్ సక్సెస్ కావడంతో కార్యకర్తల్లో నయాజోష్ నింపింది. రెట్టింపు ఉత్సాహంతో కార్యకర్తలంతా రంగంలోకి దిగారు. నియోజకవర్గ శాసనసభ్యుడిగా నాలుగు సార్లు గెలిచి ఐటీ, పరిశ్రమలశాఖల మంత్రిగా నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలిపిన రామన్నను ఐదోసారి గెలిపించాలన్న పట్టుదలతో ముందుకుపోతున్నారు. కళ్లముందు కనిపిస్తున్న అభివృద్ధిని వివరిస్తూ.. కార్యకర్తలు, నాయకులు పల్లెపల్లెలో గడపగడపకూ వెళ్తున్నారు. ఎన్నికల ప్రచార రథాలతో గ్రామాల్లో విస్తృత ప్రచారం చేస్తున్నారు.

### ప్రచారంపై దిశానిర్దేశం

సిరిసిల్ల పట్టణంలోని రగుడు చౌరస్తాలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని పౌరసరఫరాల శాఖల మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, పార్టీ జనరల్ సెక్రటరీ కే కేశవరావుతో కలిసి వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ, పరిశ్రమలశాఖల మంత్రి కేటీఆర్ సోమవారం ప్రారంభించిన విషయం తెలిసిందే. పార్టీ నూతన భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రులంతా కార్యకర్తలు, నాయకులకు ఎన్నికల ప్రచారంపై దిశానిర్దేశం చేశారు. తెల్లవారే ప్రజాఆశీర్వాదం కోరుతూ నిర్వహించిన సీఎం కేసీఆర్ సభకు ఊహించని విధంగా జనం రావడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపింది. అధినేత కేసీఆర్ చేసిన ప్రసంగం అధ్యంతం ఆకట్టుకున్నది. సిరిసిల్లను సోలాపూర్‌గా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో విద్యాకేంద్రంగా విరాజిల్లుతుందని చెప్పడంతో కార్మిక క్షేత్ర ప్రజలకు భరోసానిచ్చింది. రామన్న మార్గదర్శకంలో నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, టీపీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, ఆర్‌బీఎస్ కన్వీనర్ గడ్డం నర్సయ్య, ముస్తాబాద్ కన్వీనర్ కల్వకుంట్ల గోపాల్‌రావు, ఎంపీపీ శరత్‌రావు, గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, సీనియర్ నాయకులు చీటి నర్సింగరావు, బొల్లి రామ్మోహన్‌తోపాటు అన్ని మండలాల అధ్యక్షులు, కార్యవర్గాలు, ప్రజాప్రతినిధులు గ్రామాల్లో విస్తృత ప్రచారం చేస్తున్నారు. తొమ్మిదేండ్లలో సిరిసిల్లకు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను తెలుపుతూ కరపత్రాలను ముద్రించారు. వాటిని ఇంటింటికీ వెళ్లి వివరిస్తున్నారు.

### అన్నివర్గాల మద్దతు రామన్నకే..

జిల్లా ప్రదాత కేటీఆర్‌కు ఈ ఎన్నికల్లో అన్నివర్గాల నుంచి మద్దతు లభిస్తున్నది. ఇప్పటికే పలు కులసంఘాలు, అసోసియేషన్లు తీర్మానాలు చేశాయి. తంగళ్లపల్లి వడ్డెర సంఘం ఆధ్వర్యంలో సుమారు 600మంది మద్దతు ప్రకటించారు. నామినేషన్ ఫీజుకు సైతం రూ.10,116 అందించి రామన్నపై అభిమానం చాటుకున్నారు. సోమవారం సీఎం సమక్షంలో 18కుల సంఘాలు, నాలుగు అసోసియేషన్లు మద్దతు తెలిపాయి.

### జనంలోకి చల్మెడ..

వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు ప్రజల అభిమానం చూరగొంటున్నారు. తన నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ప్రతి ఒక్కరినీ కలిసి అప్యాయంగా పలుకరిస్తున్నారు. సోమవారం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ వేములవాడలోని నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమమై, వారికి దిశానిర్దేశం చేసి జోష్‌పెంచారు. కార్యకర్తలు సంఘటితంగా కలిసి చల్మెడ గెలుపు కోసం ఇంటింటికీ వెళ్లి ప్రచారం ముమ్మరం చేస్తున్నారు. సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి, న్యాలకొండ రాఘవరెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, సెస్ వైస్‌చైర్మన్ దేవరకొండ తిరుపతి, జడ్పీటీసీలు మ్యాకల రవి, గట్ల మీనయ్య, ఏశ వాణి, ఎంపీపీలు వజ్రమ్మ, బండ మల్లేశంయాదవ్, చంద్రయ్యగౌడ్, బైరగోని లావణ్య, గంగం స్వరూపారాణి, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ బండ నర్సయ్యయాదవ్, అన్ని మండలాల అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్లు విస్తృత ప్రచారం చేస్తున్నారు.

## ఎన్నికల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

కలెక్టరేట్, అక్టోబర్ 18: ఎన్నికల ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి ఆదేశించారు. బుధవారం రాత్రి కలెక్టరేట్‌లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో 24 గంటలు పని చేసే సమీకృత జిల్లా ఫిర్యాదుల కేంద్రం, ఎంసీఎంసీ, మీడియా సెంటర్‌ను అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్‌తో కలిసి తనిఖీ చేశారు. సీ-విజిల్, కంట్రోల్ రూమ్, 1950, సోషల్ మీడియా ఫిర్యాదుల నమోదును పరిశీలించారు. జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలు నిష్పక్షపాతంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో జరుగడంలో జిల్లా ఫిర్యాదుల కేంద్రం, ఎంసీఎంసీ, మీడియా సెంటర్‌వి కీలక పాత్ర అన్నారు. ఓటర్లను ప్రలోభ పెడుతున్నట్లు ఫిర్యాదులు వచ్చినా, మీడియాలో ఫేక్ న్యూస్ ప్రసారమైనా, ఓటర్లు ఏదైనా సమాచారం కోసం సంప్రదించినా వెంటనే స్పందించాలని చెప్పారు. ఎన్నికల ఫిర్యాదులు ఉంటే ప్రజలు కంట్రోల్‌రూమ్ నంబర్ 08723-293024 ఫోన్ చేయవచ్చన్నారు. డీపీఆర్‌వో మామిండ్ల దశరథం, కార్మిక అధికారి రఫీ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ డా. వినోద్ పాల్గొన్నారు.

## నియమావళిని పాటించాలి



రాజకీయ పార్టీల నాయకులతో మాట్లాడుతున్న ఆర్డీవో మధుసూదన్

వేములవాడ, అక్టోబర్ 18: అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలని వేములవాడ ఆర్డీవో మధుసూదన్ సూచించారు. బుధవారం నియోజకవర్గానికి సంబంధించిన రాజకీయ పార్టీల నాయకులతో సమావేశమై మాట్లాడారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘన జరగకుండా ప్రత్యేక బృందాలతో నిఘాలు ఏర్పాటు చేశామని చెప్పారు. మూడు ప్రత్యేక తనిఖీ బృందాలు ఏర్పాటు చేయడమే కాకుండా నియోజకవర్గ పరిధిలో ప్రత్యేక చెక్‌పోస్టులను కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం 2,18,160 ఓటర్లు ఉన్నారని వెల్లడించారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఎన్నికల అధికారుల అనుమతి లేకుండా ఎటువంటి సమావేశాలు నిర్వహించాదని చెప్పారు. సమావేశంలో తహసీల్దార్ మహేశ్‌కుమార్, ఎన్నికల నాయబ్ తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, ఆయా పార్టీల నాయకులు పొలాస నరేందర్, ప్రభాకర్, రామస్వామిగౌడ్, రాము, జింక ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

## టీపీవోకు కమిషనర్‌గా అదనపు బాధ్యతలు

సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 18: సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్‌గా టౌన్ ప్లానింగ్ అధికారి అన్సార్ అదనపు బాధ్యతలు స్వీకరించారు. కలెక్టర్ అనురాగ్ జయంతి మంగళవారం ఉత్తర్వులు జారీ చేయగా బుధవారం అన్సార్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుత మున్సిపల్ కమిషనర్ మహ్మద్ అయాజ్ అనారోగ్య కారణాలతో రెండు నెలల వైద్య సెలవుపై వెళ్లడంతో అన్సర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు.

## మంత్రి ప్రశాంత్‌రెడ్డికి పరామర్శ

ముస్తాబాద్, అక్టోబర్ 18: రోడ్లు భవనాలు, శాసనసభ వ్యవహారాల శాఖల మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి మాతృమూర్తి వేముల మంజులమ్మ ఇటీవల మృతి చెందారు. బుధవారం మండల ప్రజాప్రతినిధులు మంత్రిని ఆయన స్వగృహంలో కలిసి పరామర్శించారు. ఎంపీపీ జనగామ శరత్‌రావు, జడ్పీటీసీ గుండం నర్సయ్య, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, వెంకట్‌గౌడ్ ఉన్నారు.



నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు

## చోరీ కేసులో నిందితుడి అరెస్ట్

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 18: మండల కేంద్రంలోని దుర్గమ్మ గుడిలో నగదు దొంగిలించి, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకులోని ఏటీఎంను ధ్వంసం చేసిన ఘటనలో నిందితుడిని పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన ప్రకారం.. ఈ నెల 16న అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తి దుర్గమ్మ గుడిలో హుండీని ధ్వంసం చేసి రూ.3వేలు దొంగిలించాడు. అనంతరం ఎదురుగా ఉన్న ఏటీఎంను ధ్వంసం చేశాడు. దీంతో గుడి కమిటీ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, బ్యాంకు అధికారి అసీజా ఠాణాలో ఫిర్యాదు చేశారు. సీసీ ఫుటేజీ ఆధారంగా వేములవాడ మండలం నాంపల్లికి చెందిన అంకం బాలకృష్ణ చోరీకి పాల్పడ్డట్లు పోలీసులు గుర్తించారు. మండల కేంద్రంలో ఓ ఇంటిలో అద్దెకు ఉంటున్న అతడిని పోలీసులు అదుపులోకి తీసుకుని కోర్టుకు తరలించారు. కోర్టు జ్యుడీషియల్ రిమాండ్ విధించగా కరీంనగర్ జైలుకు తరలించినట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు.

## ఓటరు జాబితాపై నాయకులకు అవగాహన

కలెక్టరేట్, అక్టోబర్ 18 : సిరిసిల్ల నియోజకవర్గంలోని ఓటరు జాబితాపై వివిధ పార్టీల నాయకులకు కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం అవగాహన జిల్లా ఎన్నికల అధికారి ఆనంద్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని తప్పకుండా పాటించాలన్నారు. ప్రచార నిమిత్తం వాహనాలు, బహిరంగ సభలతోపాటు 15 అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకుడు కైలాస్‌కుమార్, ఐఎన్‌సీ నాయకుడు కళ్యాణ్ చక్రవర్తి, ఏఐఎంఎం నాయకుడు మహ్మద్‌మూముద్దీన్, బీఆర్ఎస్ నాయకుడు విజయ్‌కుమార్, టీడీపీ నాయకుడు శేఖర్, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు కరుణాకర్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నాయకుడు కమలాకర్ పాల్గొన్నారు.

## దుర్గామాత మండపాల్లో ప్రత్యేక పూజలు

చందుర్తి,అక్టోబర్18: దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం లింగంపేటలో దుర్గాదేవి మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదానం చేశారు. ఇక్కడ ఉత్సవ కమిటీ సభ్యులు, ఏఎంసీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, కేడీసీసీబీ డైరెక్టర్ జలగం కిషన్ రావు, శ్రీనివాస్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మ్యకల ఎల్లయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డప్పుల అశోక్, కో ఆప్షన్ సభ్యుడు బత్తుల కమలాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లయ్య, నాయకులు బైరగోని రమేశ్, బొప్ప వెంకన్న, దుర్గాదేవి ఆలయ కమిటీ చైర్మన్ దువ్వ లక్ష్మీరాజ్యం, ప్రధాన కార్యదర్శి ఏనుగుల పరశురాములు, జంగిలి తిరుపతి, గంద్ర లక్ష్మణరావు, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

ఇల్లంతకుంట : సెప్టెంబర్ 18 : మండల కేంద్రంలోని దుర్గామాత మండపం వద్ద మహిళలు సామూహిక కుంకుమార్చన చేశారు. దుర్గామాత భక్తులకు లక్ష్మీదేవి అవతారంలో దర్శనమిచ్చారు. మండల కేంద్రానికి చెందిన ఎర్రోజు సత్యం, ఎర్రోజు గోపాలచారి అన్నదానం చేశారు. భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు.

ముస్తాబాద్, అక్టోబర్ 18: పోత్గల్‌లో దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వేదపండితులు మహాచండీ హోమం నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ తన్నీరు గౌతంరావు, ఉపసర్పంచ్ నాంపెల్లి మంజుల, దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు నాని, శ్రీనివాస్, రాజేశ్, వెంకటేశ్, కిట్టు, ప్రశాంత్, ముదిరాజ్ సంఘం నాయకుడు రమేశ్ పాల్గొన్నారు.



కోనరావుపేట: మామిడిపల్లిలో పూజలు చేస్తున్న భక్తులు

కోనరావుపేట, అక్టోబర్ 18: మామిడిపల్లిలో రెడ్డి యూత్ ఆధ్వర్యంలో 12వ వార్షికోత్సవంలో భాగంగా ప్రతిష్టించిన దుర్గాదేవి విగ్రహం వద్ద మహిళలు కుంకుమ పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదానంలో గ్రామస్తులు, రెడ్డి యూత్ సభ్యులు పాల్గొన్నారు. కొలనూర్ దుర్గామాత వద్ద యూత్ సభ్యులు పూజలు నిర్వహించారు.

బోయినపల్లి, అక్టోబర్ 18: గుండన్నపల్లిలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద సర్పంచ్ కొప్పుల లక్ష్మి ఆధ్వర్యంలో మండలి నిర్వాహకులు ప్రత్యేక పూజలు, అన్నదానం చేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకుడు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబురాలు



రుద్రంగి: బతుకమ్మలతో అధ్యాపకులు, విద్యార్థులు

రుద్రంగి, అక్టోబర్ 18: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ పండుగ సంబురాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పులి గంగయ్య మాట్లాడుతూ తెలంగాణలో అతి ముఖ్యమైన బతుకమ్మ పండుగను అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి కళాశాలలో జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో అధ్యాపకులు వాణి, రాజిరెడ్డి, రాజు, సునీత, కృష్ణ, వేణు, అరవింద్‌కుమార్, నీరజ, నవత, నిహారిక, సాయిప్రసాద్, తిరుపతి, సతీశ్, సిబ్బందిపాల్గొన్నారు.

## సంస్కృతిని తెలియజేసేవే పండుగలు

వేములవాడ, అక్టోబర్ 18: సంస్కృతి సంప్రదాయాలను తెలియజేసేవే పండుగలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రమోద్ కుమార్ అన్నారు. వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపకులు సంప్రదాయ దుస్తులు ధరించి బతకమ్మలను పేర్చి ఆటపాటలతో వేడుకలను జరుపుకొన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంజయ్య, అధ్యాపకులు మంగమ్మ, లత, అరుణ, స్వప్న, జ్యోతి, దీపిక, మమత, శేఖర్, భరత్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, సంతోష్, మహేందర్, గోపి, రవీందర్, అశోక్, దేవయ్య, రాము తదితరులు ఉన్నారు.